



# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 01-05-2024 సంపుటి : 06 సంచిక : 229 పేజీలు : 8 వెల : రూ

# ఉమ్మడి మేనిఫెస్టో విడుదల

**అధికారంలోకి రాగానే అమరావతి నిర్మాణం**
**మహిళలు, బిసిలు లక్ష్యంగా వరాల ప్రకటన**
**ఇంటింటికీ రక్షిత మంచినీటి సౌకర్యం**
**ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు**
**మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం**
**ప్రతి మహిళకు 1500 ఆర్థిక సాయం**
**నిరుద్యోగుల కోసం స్కిల్ సెంటర్ల ఏర్పాటు**
**అంకుర పరిశ్రమలకు పదిలక్షల సాయం**
**మెగా డిఎస్సీతో పాటు..ఏటా జాబ్ కేలండర్**
**దామాషా ప్రకారం బీసీ కులాల కార్పొరేషన్లు**
**హజ్ యాత్రకు లక్ష రూపాయాల ఆర్థిక సాయం**
**స్వయం ఉపాధి కోసం ఏటా పదివేల కోట్లు**
**నిరుద్యోగ యువతకు ఉద్యోగ భృతి**
**మేనిఫెస్టో మేరకు నడుచుకుంటామన్న చంద్రబాబు**





అమరావతి,ఏప్రిల్30( విభారె) :ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీడీపీ కూటమి మేనిఫెస్టో విడుదలైంది. రాష్ట్రంలో మహిళలపై వరాల జల్లు కురిపిం చారు. తాము అధికారంలోకి వస్తే ఇవి చేస్తామంటూ ఆడబిడ్డల కోసం అదిరిపోయే స్కీమ్స్ చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటించారు. ముఖ్యంగా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా ఈ పథకాలను ప్రకటించారు. తెదేపా-భాజపా-జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడు దల చేసింది. ఉండవల్లిలో తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు దీన్ని ఆవిష్కరి ంచారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సిద్దార్థ్‌నాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు జాతికి పూర్వ వైభవం తీసుకురావాలన్న లక్ష్యంతోనే మూడు పార్టీలు కూటమిగా జట్టు కట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొచ్చినట్లు చెప్పారు. మ్యానిఫెస్టో అమలుకు కేంద్రం సహకారం మెండుగా ఉంటుందని పేర్కొన్నారు. రేపటి ఆకాంక్షలను సాకారం చేసే విధంగా మ్యానిఫెస్టోను రూపొందించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు.' పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచారు. ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేశారు. వందకు పైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. లక్షలాది ఎకరాల ప్రజల ఆస్తులు కబ్జా చేశారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు మళ్లించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు, విధ్వంస పాలనను సాగనంపేందుకు కూటమి ముందు కొచ్చింది' అని పవన్ తెలిపారు. ఎన్నికల్లో కూటమిగా పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ తన మేనిఫెస్టోను విడుదల చేసింది. సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం ఐదేళ్లు ప్రజలకు ఏం చేయబోతు న్నారో మేనిఫెస్టో ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఇప్పటికే టీడీపీ సూపర్ 6 పేరుతో కొన్ని పథకాలను ప్రకటించింది. ఇప్పుడు వాటికి మరిన్ని జోడించి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. మహా కూటమి ప్రకటించిన మేనిఫెస్టోలోని ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయి. ఇంటింటికీ రక్షిత మంచినీరు. రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ఎవరికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి స్కిల్స్ అవసరం. ఎలాంటి స్కిల్స్ నేరుచ్కుంటే ఉద్యోగాలు వస్తాయనేది చెప్పడానికి చిన్నతరహా, అంకుర సంస్థలకుప్రాజెక్టు వ్యవయంలో పది లక్షల సబ్సిడీ. పది శాతం ఈడబ్ల్యూఎస్ అమలు .అమరావతి నిర్మాణం ప్రారంభం .మెగా డీఎస్సీతో పాటు, ప్రతి ఏటా జాబ్ కేలండర్. పరిశ్రమలకు అనుకూల ంగా పాలసీలు క్రీడలను ప్రోత్సహి స్తాం .డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు,బీసీ డిక్లరేషన్ ,50 ఏళ్లకే నెలకు నాలుగవేల రూపాయలు పింఛన్లు, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షా 50 వేలు కోట్లు ఖర్చు స్థానిక సంస్థల నామినేటెడ్ పోస్టుల్లో 34 శాతం **(మిగతా 2లో )**

## బాలాకోట్ దాడులను ప్రస్థావించిన ప్రధాని మోడీ



బగల్ కోట్(కర్నాటక): దేశంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రధాని మోడీ బాలాకోట్ దాడుల ప్రస్థావన తెరపైకి తెచ్చారు. బాలాకోట్ పై వైమానికి దాడుల గురించి పాకిస్థాన్ కు సమాచారం ఇచ్చిన తర్వాతే మీడియాకు వెల్లడించామన్నారు. కర్నాటకలోని బగల్ కోట్ ఎన్నికల ప్రచారంలో మోడీ ఈ అంశాన్ని ప్రస్థావించారు. 2019 నాటి బాలాకోట్ దాడుల సమాచారాన్ని దాయాది నుంచి దాచిపెట్టలను కోలేదని తెలిపారు. 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లను జైషే మొహ మ్మద్ ఉగ్రవాదులు బలితీసుకున్న విషయం తెలిసిందే. దానికి ప్రతిగా ఫిబ్రవిర 26న భారత్ వైమానికి దాడులు చేపట్టింది. జైషే మొహమ్మద్ ఉగ్ర స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. మళ్ళీ భారత్ పై కన్నెత్తకుండా గట్టి గుణపాఠం ఇచ్చింది. మిగ్ విమానం కూలి మన వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ పాకిస్థాన్ సైనికులకు దొరికిపోయినా, అంతర్జాతీయ ఒత్తిడితో మూడు రోజులకు ఆయనని విడిపించుకోవడం జరిగింది.

## కాంగ్రెస్ అసహనంతో అసత్య ప్రచారాలు: అమిత్ షా



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అవాస్తవాలు ప్రాచారం చేస్తోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. తనపై వచ్చిన ఫేక్ వీడియోలకుఅమిత్ షా రీకౌంటర్ ఇచ్చారు. తన మాటలను వక్రీకరించి కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ అసహనంతో బిజెపిపై అసత్య ప్రచారాలు చేస్తుందని ధ్వజమెత్తారు. అసహనంతోనే ఫేక్ వీడియోలను కాంగ్రెస్ తయారు చేస్తోందన్నారు. మతపరమైన రిజర్వేషన్లు ఇచ్చేందుకు బిజెపి వ్యతిరేకం అని, తమ పార్టీ నినాదాలను కాంగ్రెస్‌నేతలు వక్రీకరిస్తున్నారని, భారీ విజయంతో మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ప్రియాంక దూరం

### ఎన్నికల ప్రచారంలో పాల్గొనేలా వ్యూహం

న్యూఢిల్లీ,ఏప్రిల్30 : లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఒక్క సీటు నుంచి పోటీ చేయకుండా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తే పార్టీకి మంచి ఫలితాలు వస్తాయని ఆమె భావిస్తున్నట్లుగా సమాచారం. అంతేకాకుండా తాను పోటీ చేస్తే వారసత్వంపై విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రియాంక అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో పోటీకి దూరంగా ఉంటూ పార్టీ తరుపున ప్రచారం చేయాలని ప్రియాంక ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది. మే 3వ తేదీ నుంచి ఆమె యూపీలో ప్రచారం ప్రారంభించనున్నట్లు సమాచారం. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథీ, రాయ్‌బరేలీ లోక్ల సభ స్థానాల్లో ఎవరు పోటీ చేస్తారనేదానిపై మరో 24 గంటల్లో క్లారిటీ రానుంది. అమేథీ నుంచి పోటీ చేసేందుకు ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా ఆసక్తి చూపుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ రెండు స్థానాలకు ఐదో విడతలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఇక అమేథీ నుంచి బీజేపీ తమ అభ్యర్థిగా స్మృతి ఇరానీని ప్రకటించగా ఆమె నిన్న నామినేషన్ వేశారు. ఇక రాహుల్ గాంధీ గతంలో కేరళలోని వాయనాడ్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచారు. దీంతో మళ్లీ అక్కడినుంచే పోటీకి దిగారు.

## జోరందుకున్న ఎన్నికల ప్రచారం..

### సీఎం జగన్ సుడిగాలి పర్యటన..

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగియడంతో అన్ని పార్టీలు ప్రచారంలో దూకుడు పెంచాయి. ఈక్రమంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుడిగాలి పర్యటన కొనసాగిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.రోజుకు మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. విపక్షాలపై విమర్శలు గుప్పిస్తూ మళ్లీ అధికారం ఇస్తే, వచ్చే ఐదేళ్లలో ఏం చేస్తామో చెబుతూ ముందుకు సాగుతున్నారు. ఇవాళ మరో మూడు నియోజకవర్గాల్లో పర్యటిస్తారు జగనఏపీ సీఎం జగన్ ఇవాళ మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. ఉదయం 10 గంటలకు ఒంగోలు పార్లమెంట్ పరుధిలోని కొండపి నియోజకవర్గంలో పర్యటిస్తారు. టంగుటూరులో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు సీఎం. ఇప్పటికే కూటమి నేతలపై విరుచుకుపడుతూ వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తు న్నారు ముఖ్యమంత్రి. టంగుటూరులోనూ విపక్షాలపై మాటల దాడికి దిగే అవకాశం ఉంది. ఇప్పటికే కూటమి పేరుతో చంద్రబాబు 2014లో ఇచ్చిన



హామీలను గుర్తు చేస్తూ, ఆ మోసాలను ప్రజలు మరిచిపోవద్దని చెబుతున్నారు జగన్.ఒంగోలు నుంచి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు కొండపి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదిమూలపు సురేష్‌ని గెలిపించాలని ఓటర్లను కోరనున్నారు జగన్. టంగుటూరులో పర్యటన తర్వాత మధ్యాహ్నం 12.30కి కడప పార్లమెంట్ పరిధిలోని మైదుకూరు నియోజకవర్గంలో పర్యటిస్తారు సీఎం జగన్. మైదుకూరు 4 రోడ్ల జంక్షన్‌లో జరిగే సభలో పాల్గొంటారు ముఖ్యమంత్రి. కడప నుంచి ఎంపీ అభ్యర్థిగా అవినాష్‌రెడ్డి, మైదుకూరు అసెంబ్లీ స్థానం నుంచి రఘురామిరెడ్డి పోటీ చేస్తున్నారు.కడప పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రచారం తర్వాత మధ్యాహ్నం రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటిస్తారు సీఎం జగన్. మధ్యాహ్నం 3 గంటలకు పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు. 175 అసెంబ్లీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు సీఎం జగన్. కాగా, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి, పీలేరు అభ్యర్థిగా చింతల రాంచంద్రారెడ్డి పోటీ చేస్తున్నారు. చంద్రబాబుతో పాటు కూటమి నేతలపై తీవ్ర స్థాయిలో మండిపడుతూ, మండే ఎండలో తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు సీఎం జగన్.

## ఏప్రిల్‌లో ఉష్ణోగ్రత 100 ఏళ్ల రికార్డు బద్దలు..



ఏడాది ఏడాదికి ఎండ వేడిమి, వేడి గాలుల తీవ్రత పెరిగిపోతోంది. ఉక్కబోతతో జనం అల్లాడిపోతున్నారు. ఒకలాంటి విచిత్ర వాతావరణం ఏప్రిల్ నెలలో కనిపించింది.ఈ నెలలో రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 103 సంవత్సరాల తర్వాత అన్ని రికార్డులను బద్దలు కొట్టింది. చాలా చోట్ల ఉష్ణోగ్రత వేడి 43 డిగ్రీలకు చేరుకుంది. అంతేకాదు తాజాగా మే నెలలో వాతావరణం ఎలా ఉంటుందో వాతావరణ శాఖ సమాచారం ఇచ్చింది.వాతావరణ శాఖ ఏప్రిల్ నెలలో 1921-2024 మధ్యకాలంలో ఉష్ణోగ్రతలు ఉన్న డేటాను పంచుకుంది. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఏప్రిల్ నెల అత్యంత వేడి నెలగా ఉన్నదని ఈ డేటా చూపుతోంది. ఇక మరో ఐదు రోజుల్లో ఇది మరింత వేడిగా మారనుంది. ఎఓఆ ప్రకారం దేశంలోని తూర్పు, దక్షిణ ద్వీపకల్పంలో తీవ్రమైన వేడిగాలుల ప్రభావం కనిపిస్తోంది.ఈ తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వడగాల్పులు రాబోయే ఐదు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. ఈ సమయంలో ఓటింగ్ జరగాల్సిన చోట్ల వేడి ఎక్కువగా ఉంటుంది. బెంగాల్, బీహార్, జార్ఖండ్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో వేడిగాలులు వీచే అవకాశం ఉంది. దీంతో పాటు కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వేడిగాలులు వీచే అవకాశం ఉంది.ఏప్రిల్, మే నెలలకు సంబంధించి ఈ రెండు నెలలు ఇతర సంవత్సరాల కంటే అత్యధిక ఉష్ణోగ్రతలు ఉండవచ్చని వాతావరణ శాఖ గతంలో కూడా చెప్పింది. ప్రధాని మోదీతో జరిగిన సమావేశంలో వాతావరణ శాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు." వరకు రెండు దశల్లో జరిగిన ఓటింగ్‌లో ఉష్ణోగ్రతలు, వడగాల్పుల కారణంగా చాలా చోట్ల ఓటింగ్‌పై ప్రభావం పడింది.రెండో దశ ఓటింగ్ తర్వాత కొన్ని రాష్ట్రాల అధికారులు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు. డేటా ప్రకారం, హీట్‌వేవ్ ఇండెక్స్ 40 నుండి 50 డిగ్రీల సెల్సియస్ వరకు కనిపిస్తుంది.

# సంపాదకీయం

బుధవారం 01-05-2024

## సున్నితమైన అంశాలతో రెచ్చగొడుతున్న నేతలు

దేశంలో రిజర్వేషన్లపై కాంగ్రెస్, బిజెపిలపై ప్రజల్లో వాడీ వేడి చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజ్యాంగాన్ని సమూలంగా మార్చడం ద్వారా దేశాన్ని రిజర్వేషన్ల రహిత దేశంగా చేయాలనేదే బిజెపి లక్ష్యమని ఆరోపించిన విషయంలో తెలిసిందే. దీనితో పా టు 2025 నాటికి ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి వందేళ్లవుతుందని, అప్పటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేష న్లు రద్దు చేయాలన్నదే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని సంచల న వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలపై దాడి చేయడానికి కుట్ర చేస్తోందని మండిపడ్డారు. 400సీట్లు సాధించడం ద్వారా రాజ్యాంగ మౌలిక సూత్రాలపై దాడిచేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల క్షేత్రంగా దేశ మూలవాసులైన ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలపై సర్జికల్ స్ట్రైక్ చేయాలని నిర్ణయించారని విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రధాని మోదీ, అమిత్‌షా ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించా రు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకు రారనీ, రిజర్వేషన్లు రద్దు చేస్తే, హైందవులంతా ఒకటే అనే భావన కలుగుతుందని ఆ పార్టీ భావిస్తోందన్నారు. ఇవాళ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల కు మరో రెండు వారాలే గడువు ఉండటంతో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు రోజుకో సున్నితమైన అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి ప్రజల్లో తీవ్ర చర్చ లేపుతున్నాయి. ప్రధాన పార్టీలు వ్యూహాలకు పదును పెడుతూ ఓటర్లను ఆకర్షించే ప్ర యత్నం చేస్తున్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభు త్వం ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ వంటి అం శాలను బిఆర్‌ఎస్ లేవనెత్తడంతోపాటు రుణమాఫీపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నేతల సవాళ్లు ప్రతిసవాళ్లు చేసుకున్నారు. తాజాగా రిజర్వేషన్లు రద్దు అంశాన్ని కాం గ్రెస్ తెరపైకి తీసుకువచ్చింది. రిజర్వేషన్ల రద్దు అం శాన్ని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా పరిగణించి కౌం టర్ ఇస్తున్నారు. ఇదే సమయంలో మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హైదరాబాద్ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి కీలక వ్యాఖ్యలు చేశా రు. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కాకుండా, హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం కాకుండా అడ్డుకునే శక్తి బిఆర్‌ఎస్ పార్టీకి మాత్రమే ఉందదని సంచలనం వ్యాఖ్యానించారు. ఇలా ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన రోజుకో సున్నితమైన అంశంతో రాష్ట్ర రాజకీయాలు వేడుకుతున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కలిసి రిజర్వేష న్లు తీసేయాలని కుట్రలు చేస్తున్నాయని హస్తం పా ర్టీ నాయకులు ఆరోపిస్తున్న తరుణంలో ఆర్‌ఎస్‌ఎస్ చీ ఫ్ మోహన్ భగవత్ స్పందించారు. తమపై జరుగుతు న్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. అవసరం ఉన్నంత వరకు రిజర్వేషన్లు కొనసాగించా ల్సిందేనన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి ఎన్నికల్లో గెలిస్తే రిజర్వేషన్లు తొలిగిస్తు ందని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) సంస్థ చీఫ్ మోహన్ భగవత్ స్పందించారు. హస్తం పార్టీ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పుడూ వ్యతిరేకించలేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల వేళ తమపై తప్పుడు సమాచారాన్ని వైరల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐ ఉపయోగించి తప్పుడు వీడియోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. సమాజంలో భేదభావాలు పోయే వరకు రిజర్వేషన్లు ఉండాల్సిందేనని అభిప్రాయపడ్డారు. సమాజంలో వివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాను మంచి కోసమే ఉ పయోగించాలని హితవు పలికారు. లోక్‌సభ ఎన్నికల వేళ హైదరాబాద్ ఉమ్మడి రాజధాని, హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ, హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కాకుండా అడ్డుకోగలుతామని, డీలిమిటేషన్‌లో రాష్ట్రానికి అన్యాయం జరగకుండా అడ్డుకునే శక్తి బిఆర్‌ఎస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు. 12 స్థానాల్లో గెలిపిస్తే.. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం కాకుండా, బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డుకొగలగుతామని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసే అరాచకాలను అడ్డుకోవాలంటే.. బిఆర్‌ఎస్ పార్టీ 12 స్థానాల్లో విజయం సాధించాలని అన్నారు. ఎండాకాలం లో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతల సవాళ్లు ప్రతిసవాళ్లతో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఒక్కసారిగా వేడెక్కింది. రైతు రుణమాఫీపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్య సవాళ్లు- ప్రతిసవాళ్లు మంటలు రేపుతున్నాయి. మాజీ మంత్రి హరీశ్‌రావు, సిఎం రేవంత్ రెడ్డి మధ్య రుణమాఫీకి సంబంధించిన మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. పంద్రాగసు లోగా రుణమాఫీ చేస్తామన్న సిఎం రేవంత్ రెడ్డి ప్రకటనపై బిఆర్‌ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన సవాల్ మాటల యుద్ధానికి దారి తీసింది. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే తాను రాజీనామాకు సిద్ధమని, చేయకపోతే రేవంత్ రెడ్డి సిఎం పదవికి రాజీనామా చేస్తారా అంటూ హరీశ్ రావు గన్‌పార్క్ అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లి మరోసారి సవాల్ చేశారు. హరీశ్‌రావు అమరవీరుల స్తూపం వద్దకు వచ్చి మలినం చేశారని పేర్కొంటూ హస్తం పార్టీ నేతలు పసుపు నీళ్లతో అమరవీరుల స్థూపాన్ని శుద్ధి చేశారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30-రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో సేవలు కొనసాగుతున్నాయని క్లబ్ అధ్యక్షులుగా దండే దస్తగిరి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో గవర్నమెంట్ విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి సుమారు నాలుగు వేల స్టీల్ ప్లేట్లు పంపిణీ, నోటు పుస్తకాల పంపిణీ దుప్పట్లు, దుస్తుల పంపిణీ, ఉచిత ఆపరేషన్లు, తోపుడు బండ్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ, దేవాలయాలకు సహకారము, మహిళా అధికారులకు, కవులకు సన్మానాలు ఇలా పలు రకాల సేవా కార్యక్రమాలు చేసుకుంటూ అందరి మన్ననలను పొందుతున్నారని తెలిపారు. ఆయన ఏ రంగంలో ఉంటే ఆ రంగంలో నిస్వార్థంగా సేవ చేసే వ్యక్తిగా దండే దస్తగిరికి గుర్తింపు ఉంది. ఇందులో భాగంగా ఈరోజు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎండలో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు 45 వేల రూపాయల విలువ చేసే 20 పెద్ద గొడుగులను మార్కెట్ ఏరియా, బస్టాండ్ ఏరియా, నూనెపల్లె ఏరియా, మున్సిపాలిటీ ఏరియాలో ఉన్న చిరు వ్యాపారులకు క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో అందించడం జరిగిందన్నారు. క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి తెలిపారు. పీ.డీ.జీ చిన్నపరెడ్డి మాట్లాడుతూ 85 రోటరీ క్లబ్బులలో నంద్యాల రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలలో మొదటి స్థానం లో నిలిచిందని, సేవా కార్యక్రమాలు మున్ముందు కూడా కొనసాగుతాయని తెలిపారు. గొడుగులు స్వీకరించిన చిరు వ్యాపారులు రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల సేవలను కొనియాడుతూ, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మలపాటి రాజశేఖర్, ఎన్సీ మోహన్ రెడ్డి, గోళ్ళ జై కృష్ణ, బాలకృష్ణ, విజయ శేఖర్ రెడ్డి, కొల్లి వేణుగోపాల్, మధుసూదన్ రావు, కంటే హరినాథ్, లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోగుల సౌకర్యార్థం అత్యవసర పనులను ప్రారంభించిన కలెక్టర్..



కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 30 విభారే న్యూస్..ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలులో మంగళవారం రోజు కలెక్టర్ శ్రీమతి సృజన ఎండలు ఎక్కువగా ఉన్నందువలన రోగులు ఇబ్బంది గమనించి వారి సౌకర్యార్థం అధునీకరించిన ఏఎంసి వార్డును ప్రారంభించారు. 13 ఎయిర్ కండిషనర్లతో, నూతన కర్టెన్లు మూడు వెంటిలేటర్లు, ఆరు సెక్షన్ ఆపరేటర్స్ మిషన్లతో ఏఎంసిని ప్రజల సౌకర్యార్థం అధునీకరించడం జరిగింది. దీనివలన ప్రాణాపాయ పరిస్థితిలో పాముకాటుకు గురైన వారు, పురుగుమందు తాగిన వారు, వివిధమెడికల్ కండిషన్స్ తో అడ్మిట్ అయి ప్రాణాపాయ స్థితిలో ఉండి వెంటిలేటర్ మీద పెట్టిన వారు వీరికందరికీ కూడా చల్లగా ఉండి తొందరగా కోలుకోవడానికి వీలవుతుంది. ఇదే కాకుండా డెక్సా స్కాన్ అనబడే అధునాతనమైన పరికరం మన ఆంధ్రప్రదేశ్లోనే మొట్టమొదటిసారిగా ప్రభుత్వాసుపత్రిలో మరియు ఆంధ్రప్రదేశ్ లోనే రెండవ మిషన్ ను ఇక్కడ ప్రారంభించడం జరిగింది. దీనివలన బోన్ మినరల్ డెన్సిటీ క్యాల్షియం, టోటల్ బాడీ ఫాట్ పర్సంటేజ్ లాంటి వి కాలిక్యులేషన్ చేయవచ్చు. ఇది పోస్ట్ మెనోపాసల్ విమెన్లకు, చాలామంది ఆర్థోపెడిక్స్ పేషెంట్స్ కు, ఎండోక్రైనాలజీ పేషెంట్స్ క్యాల్షియం లెవెల్స్ కనుక్కోవడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇంతే కాకుండా ఒక గ్యాస్ట్రోస్కోపు, కొలనాస్కోపు, ఈ ఆర్ సిస్కోపు, రెండు స్కానింగ్ మిషన్లు కూడా గ్యాస్ట్రిక్, నెఫ్రాలజీ డిపార్ట్మెంట్ లకు అందజేయడం జరిగింది.. ఇంకా 50 ఫ్యాన్లను కూడా ఎండాకాలం కావున ప్రజల సౌకర్యార్థం వినియోగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ వి.వెంకట రంగారెడ్డి ఆసుపత్రి ప్రొఫెసర్లు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఉమ్మడి మేనిఫెస్టో విడుదల

మెదటిపేజీ తరువాయి...

రిజర్వేషన్ అమలు ..చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ రావడానికి కృషి చేస్తాం, బీసీ కులాల దామాషా ప్రకారం కార్పొరేషన్లు పెట్టి నిధులు ఇస్తాం .స్వయం ఉపాధి కోసం ప్రతి ఏటా పదివేల కోట్లు ఖర్చు పెడతాం వంటి హామీలను పొందు పరిచారు. ఆదరణ కింద ఐదు వేల కోట్లు ఖర్చు- ఆధునిక పనిముట్లు అప్పగింత ..వారసత్వ వృత్తిపై ఆధార పడే వాళ్లకు ఇన్సూరెన్స్ పెట్టి ఎక్కువ రుణాలు ఆధునీకరణలో వారిని ఇన్వాల్వ్ చేస్తాం .చేనేత పరిశ్రమకు ఇబ్బందుల్లో ఉన్నవాళ్లు పవర్ లూమ్స్‌కు ఐదు వందల యూనిట్లు, హ్యాండ్‌లూమ్స్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇబ్బందుల్లో ఉన్న చేనేత కుటుంబా లకు ఏడాదికి 24000 రూపాయలు ఆర్థిక సాయం .దేవాలయాల్లో పని చేస్తున్న నాయినబ్రాహ్మణులకు గౌరవేతనంగా 25000, షాపులకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితం గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు. వ్డడెర్లకు క్వారీల్లో 15 రిజర్వేషన్ ఇస్తాం. రాయల్టీ, సీనీ ఛార్జీల్లో మినహాయింపు. రజక, దోబీ ఘాట్ల నిర్మాణానికి ప్రోత్సాహకాలు, దోబీ ఘాట్ల కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మత్స్యకారులకు వేట విరామ సమయంలో 20 వేల ఆర్థిక సాయం చేస్తాం. 217 జీవో రద్దు, కొత్త బోట్లు, ఉన్న బోట్ల మరమ్మతులు చేపించడం .స్వర్ణకారుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ అతి దారుణంగా చనిపోయిన కేసులు రీ ఓపెన్ చేసి నిందితులను కఠినంగా శిక్షిస్తాం అని హామీ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలకు పది లక్షల వరకు వడ్డీలేనిరుణాలు .ఉద్యోగాలు చేసే మహిళల కోసం హాస్టల్స్‌చదువు ఆపేసిన మహిళలకు 'కలలకు రెక్కలు' పేరుతో వడ్డీలేని రుణాలు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ వచ్చేలోపు ఇంటీరియం రిలీఫ్, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు ఇచ్చేలా వ్యవస్థలు సరిదిద్దుతాంసీపీఎస్‌పై సమీక్ష చేసి సమస్య పరిష్కారం.వంలటీర్లకు పదివేల గౌరవేతనం. రాపు సంక్షేమ కోసం 15వేల కోట్లు ఖర్చు, కాపు యువతకు, మహిళలు స్వయం ఉపాధి కోసం ప్రయత్నాలు. అగ్రవర్ణాల్లో ఉన్న పేదల ఉన్నతి కోసం ప్రయత్నాలు. ఏప్రిల్ నుంచి వృద్ధులకు 4000 పింఛన్లు ,దివ్యాంగులకు ఆరువేలుచూపు పూర్తిగా లేని వారికి 15 వేల రూపాయల పింఛన్, కిడ్నీ, తలసేమియా వ్యాధిగ్రస్తులకు 10వేల పింఛన్, భూమిలేని పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల భూమి ఇచ్చి ఇల్లు నిర్మాణం చేస్తామని అన్నారు. ముస్లింలకు వరాలు .50 ఏళ్లకి పింఛన్. ఈద్గాలు, ఖబరిస్తాన్‌ల కోసం స్థలాలు విజయవాడ సమీపంలో హజ్ హౌస్ నిర్మాణం. నూర్ బాషా కార్పొరేషన్‌కు ఏటా 100 కోట్లు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఐదు లక్షల వరకు వడ్డీలేని రుణాలు .ఇమామ్‌లకు పదివేలు, మౌజామ్‌లకు ఐదు వేలు గౌరవేతనం . అర్హత ఉన్న ఇమామ్‌లకు ప్రభుత్వ ఖాజీలుగా నియామకం మసీదుల నిర్వహణకు నెల ఐదువేల ఆర్థిక సాయం. హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ముస్లింకు లక్ష రూపాయల ఆర్థిక సాయం .ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య బీమా వంటి పథకాలను ప్రకటించారు. గతేడాది మహానాడు వేదికగా టీడీపీ అధినేత సూపర్ 6 పేరుతో ఆరు పథకాలను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్‌లు, యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు, 3000 వేల నిరుద్యోగ భృతి, స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల తల్లలకు 15000 నగదు, ప్రతి రైతుకు ఏటా 20,000 ఆర్థిక సాయం, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఇప్పటికే ప్రకటించారు. వీటితోపాటు మేగా డీఎస్సీ ఇతర హామీలు ఉండనే ఉన్నాయి. వీటన్నింటికీ ఇప్పుడు ప్రకటించిన హామీలు అదనం. వివిధ సభల్లో పాల్గొన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ పలు హామీలు ఇచ్చారు. వాటిని ఓసారి పరిశీలిస్తే...ఎన్నికైనతర్వాతమొదటి సంతకంమెగాడీఎస్సీపై పెడతామన్నారు. వృద్ధాప్య పెన్షన్ 4000కు పెంచుతామన్నారు. దివ్యాంగుల పెన్షన్ 6000 ఇస్తామన్నారు. వలంటీర్లకు గౌరవ వేతనం నెలకు 10,000 చొప్పున ఇస్తామన్నారు. ఉచిత ఇసుక ఇవ్వడం, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, భూ హక్కు చట్టం రద్దు, ప్రతి ఇంటికి ఉచిత ట్యాప్ కనెక్షన్, బీసీ రక్షణ చట్టం, చేనేతకు 200 యూనిట్లు, మరమగ్గాలుంటే 500యూనిట్ల విద్యుత్ ఫ్రీ, పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం, పెళ్లి కానుక 1,00,000 ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం.? తల్లికి వందనం పథకం కింద ఒక్కో బిడ్డకు రూ. 15 వేలు. అలాగే నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి. డ్వాక్రా మహిళలకు రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు. ఆడపిల్లల విద్యకు కలలకు రెక్కలు పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే మ్యానిఫెస్టోను మీ ముందు పెట్టాం. తెదేపా, భాజపా, జనసేన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించండి' అని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## సైకిల్ దిగి ఫ్యాన్ కిందికి వచ్చిన 9వ వార్డు నుండి 30 కుటుంబాలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30-నంద్యాల పట్టణం 9వ వార్డు నుండి 30 కుటుంబాలు సైకిల్ దిగి ఫ్యాన్ కిందకు వచ్చారని వైసీపీ అమీర్ బాష ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైస్సార్సీపీలో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మేనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి అత్యధిక ఓట్లు వేసి, వేయించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ....వైఎస్సార్సీపీ విధివిధానాలు నచ్చిన వీరంతా నేడు టీడీపీ నుండి వైఎస్సార్సీపీలోకి రావడం శుభపరిణామం అన్నారు. ఓల్డ్ టౌన్ ప్రాంతాన్ని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి కేవలం 3 సంవత్సరాలకాలంలోఎంతోఅభివృద్ధిచేశారని,మరోఅవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేపడతారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని, నంద్యాలలో వైఎస్సార్సీపీ జెండా ఎగురవేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో అబ్దుల్లా, సలాం, సల్మాన్, పెద్ద, షరీప్, మహబూబ్, హాసన్, నేహ్మాజ్, మరియు 30 కుటుంబాలు చేరడం జరిగింది.

## ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును పకడ్బందీగా నిర్వహించండి

### మైక్రో అబ్జర్వర్లను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30-సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో వృద్ధులకు, దివ్యాంగులకు కల్పించిన హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, డా. కె. శ్రీనివాసులు మైక్రో అబ్జర్వర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో హోమ్ ఓటింగ్ ప్రక్రియపై మైక్రో అబ్సర్వతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, డా. కె. శ్రీనివాసులుమాట్లాడుతూజిల్లాలోసుమారు15,509విభిన్న ప్రతిభావంతులు,5వేలమంది85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లు ఉన్నారని... ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిన నేపథ్యంలో హోం ఓటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తిచేసేందుకు 45 మంది మైక్రో అబ్జర్వర్లను నియోజకవర్గాలకు కేటాయించామన్నారు. హోం ఓటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని పలు సూచనలు జారీ చేశారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్రకుమార్, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

## ఏపీలో కూటమి మేనిఫెస్టో విడుదల .. నిరుద్యోగ యువతకు ప్రతియేట జాబ్ క్యాలెండర్

అమరావతి : ఏపీలో జరుగనున్న లోక్‌సభ, శాసనసభ ఎన్నికల సందర్భంగా మంగళవారం కూటమి నాయకులు మేనిఫెస్టో ను విడుదల చేశారు. విజయవాడలోని ఉండవల్లిలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్ బీజేపీ తరుపున సిద్ధార్థ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు,పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. కూటమి మేనిఫెస్టోకు కేంద్ర సహకారం మెండుగా ఉంటుందని ధీమాను వ్యక్తం చేశారు. ముందుగా సూపర్ సిక్స్ తో విడుదల చేసిన మేనిఫెస్టోకు అదనంగా మూడు పార్టీల నాయకుల అభిప్రాయాలను తీసుకుని మరికొన్నింటిని జత పరిచామని వెల్లడించారు. ముఖ్యంగా యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకక నిర్వీర్యం అవుతున్నారని , ప్రజల జీవితాల్లో వెలుగులు రావని , రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అందరం కలిశామని తెలిపారు. మెగా డీఎస్సీ పై మొదటి సంతకం, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్(ఏపీఏ అజీశ్రీవనిటవతీబ) , పరిశ్రమల స్థాపనకు వీలుగా పాలసీలు తీసుకొస్తామని అన్నారు

## కొండెక్కిన కొబ్బరి బొండం ధర



కర్నూలు, ఏప్రిల్ 30, రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకు అమాంతం పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలకు ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఇక కొందరికి బయటకు రావడం తప్పనిసరి అవుతోంది. అలాంటి వాళ్లు వేసవి దాహార్తిని తీర్చేకునేందుకు రోడ్లపై ఉండే కొబ్బరి బోండాలు, చెరుకు రసం, జ్యూస్‌లు, కూల్ డ్రింక్‌లు తాగేందుకు ఇష్టపడుతున్నారు. అయితే.. కొబ్బరి బోండాలు నేచురలగా పండటంతో పాటు.. ఆరోగ్యానికి కూడా మంచిది కావడంతో కోకోనట్ వాటర్‌కే ఎక్కవ ప్రాధాన్యం ఇస్తున్నారు ప్రజలు. ఇదే అదునుగా చేసుకున్న రెండు తెలుగు రాష్ట్రాల వ్యాపారులు కొబ్బరి బోండాల ధరలు అమాంతం పెంచేస్తున్నారు. అంతే కాకుండా సిండికేట్?గా మారి కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. వేసవి తాపాన్ని అవకాశంగా తీసుకొని వ్యాపారులు ఈ చర్యలకు పాల్పడుతున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన వారు కూడా కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారు. దీంతో కొబ్బరి బోండాల మాఫీయా ఎక్కువైపోతుంది. ఇక మొన్న, నిన్నటి వరకు రూ. 30, రూ. 40 ఉండే ధరలు ఇప్పుడు ఏకంగా కొండెక్కుతున్నాయి. ఒక్క కొబ్బరి బొండం ధర రూ. 60 పలుకుతోంది. అయితే.. ఇతర జిల్లాలతో పోల్చితే కర్నూలు జిల్లాలో ఇది చాలా ఎక్కువగా ఉన్నాయని నగరవాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కొబ్బరి బోండాల ధరలు తగ్గించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అంతే కాకుండా ఈ మండే ఎండలకు వడదెబ్బ కంటే.. కొబ్బరి బోండాల రేట్లు దారుణంగా ఉన్నాయంటూ ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అదే బాటలో నిమ్మకాయలుఏపీలో ఎండలు మండిపోతున్నాయి. ఇళ్ల నుంచి బయటకు వస్తే మాడు సుర్రుమం టోంది. ఉదయం పది దాటిందంటే చాలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. ఎండవేడిమిని తట్టుకునేందుకు మంచినీళ్లు, ఓఆర్ఎస్, నిమ్మకాయ నీళ్లు తాగుతున్నారు. దీంతో రాష్ట్రంలో నిమ్మకాయ ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. మార్కెట్లో కూడా ఎప్పుడూ లేనంత ధరలు పలుకుతున్నాయి. నెల్లూరు జిల్లా పొదలకూరులో బస్తా నిమ్మకాయలు ధరలు రూ. 9,500 పలికింది. ఏప్రిల్ 22న నాలుగు వేలు పలికిన ధర గడిచిన నాలుగు రోజుల్లో రూ. 9,500 కు చేరింది. ఈ ఏడాదిలో ఇదే అత్యధిక ధరని రైతులు చెబుతున్నారు. వేసవి కాలం కావడంతో నిమ్మకాయల ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.

## నన్నుఅవనిగడ్డ ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాజన్న పాలన అందిస్తా...

**అందే శ్రీరామమూర్తి**

అవనిగడ్డ,అవనిగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామమూర్తి మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో తీసుకుని వెల్లతానని వెల్లడించారు.. ఇప్పటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు అవనిగడ్డకు చేసింది ఏమీ లేదని తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సాగునీరు, త్రాగునీరు అందరికీ అందేలా చేస్తానని చెప్పారు..రాజన్న పాలన మళ్ళీ ప్రజలు చూడాలి అంటే అది ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని చెప్పారు

# తిరుపతిలో కనిపించని పాత నేతలు


తిరుపతి, ఏప్రిల్ 30, ఉమ్మడి చిత్తూరు జిల్లా అనగానే పలువురు రాజకీయ నేతలు గుర్తుకు వస్తారు. ఇక్కడ నుంచే ఎంతో మంది ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా సేవలు అందించారు. ఇక్కడ నుంచి రాష్ట్రమే కాదు కేంద్ర స్థాయిలో ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలాంటి జిల్లాలో అప్పుడు సీనియర్ నాయకులు నేడు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కొందరు వారసులు రాజకీయాలపై ఆసక్తి చూపినా, వారికి ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రాకపోవడంతో నిరాశ చెంది రాజకీయాలకు దూరంగా ఉన్నారు. చదలవాడ కృష్ణమూర్తి 1973లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చేశారు. 1981లో నాయుడుపేట సర్పంచ్‌గా గెలిచారు. ఈ క్రమంలో 1994లో తిరుపతి నుంచి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశించారు, కానీ పలు కారణాలతో శ్రీకాళహస్తి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. చదలవాడ కృష్ణమూర్తి 1999లో కాంగ్రెస్ టిక్కెట్ నిరాకరించడంతో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరి తిరుపతి నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారి అసెంబ్లీకి వెళ్లారు. అనంతరం కొద్ది రోజులు పార్టీకి దూరంగా ఉండి 2014లో తిరుపతి టీడీపీ ఎమ్మెల్యే టికెట్ దక్కినా, చివరి నిమిషంలో అది చేజారింది. 2014లో పార్టీ అధికారంలోకి రావడంతో టీటీడీ చైర్మన్‌గా నియమితులయ్యారు. 2018లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరి తిరుపతి ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. రాజకీయాలలో చక్రం తిప్పిన నేతలు కొందరు కొందరు కన్నుమూయగా, మరికొందరు నేడు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గల్లా కుటుంబ అంటే రాష్ట్ర రాజకీయాల్లో తెలియని వారు లేరు. ఎన్నో పరిశ్రమలు పెట్టు ఉపాధి కల్పన చేసిన కుటుంబం. చంద్రబాబు సొంత గడ్డ అయిన చంద్రగిరి నియోజకవర్గంలో తిరుగులేని నాయకురాలుగా మారిన వారు. గల్లా అరుణకుమారి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కి అధ్యక్షులుగానూ, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి జనరల్ సెక్రెటరీ గా వ్యవహరించారు. ఆ తరువాత చంద్రగిరి నియోజకవర్గం నుంచి 1989 లో మొదటిసారి, 1999-2014 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయాన్ని సాధించారు. రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన తరువాత మూడు సార్లు మంత్రి పదవిలో కొనసాగారు. 2008వ సంవత్సరంలో వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈమె ఆరోగ్యశ్రీ పథక విజయానికి ముఖ్య భూమిక పోషించారు. 2009లో జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో నాల్గవసారి విజయం సాధించి రోడ్లు భవనాల శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2010 నవంబరులో రోశయ్య రాజీనామా చేసిన తర్వాత ముఖ్యమంత్రి అయిన కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో భూగర్భ, గనుల శాఖా మంత్రిగా సేవలు అందించారు. రాష్ట్ర విభజనకు నిరసనగా కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014 శాసనసభ ఎన్నికల్లో మళ్ళీ చంద్రగిరి నియోజకవర్గం నుండి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అదే సమయంలో రాజకీయ అరంగేట్రం చేసిన తన తనయుడు గల్లా జయదేవ్ తెలుగుదేశం పార్టీ తరపున గుంటూరు నియోజక వర్గానికి పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక అయ్యారు. ఓటమి తరువాత రాజకీయాలలో ఉన్న 2019 ఎన్నికల తరువాత ఇబ్బందులు పడ్డారు. వ్యాపార పరంగా ఇబ్బందులు రావడంతో కుటుంబం మొత్తం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఈ పేరు పెద్దగా ఎవరికి ఇప్పటి తరం వారికి తెలియకపోవచ్చు కాని గల్లా అరుణకుమారి తండ్రి అంటే ఇట్టే గుర్తు పడుతారు. రాజన్న స్వతంత్ర పార్టీ తరపున చిత్తూరు నియోజక వర్గము నుంచి వరుసగా రెండు సార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు. 6వ లోక్ సభకు 1977-1980 మధ్య కాలంలోనూ, 7 వ లోక్ సభకు 1980-1984 మధ్య కాలంలో వీరు పార్లమెంటు సభ్యునిగా వ్యవహరించారు. ఈయన పాత కాలం వారికి స్పీకర్ గా.. కొత్త తరం వారికి కాలేజీ వ్యవస్థపకుడిగా తెలుసు. 1967, 1978లో తిరుపతి నుంచి ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. 27 మార్చి 1981 నుండి 6 సెప్టెంబర్ 1982 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 7 సెప్టెంబర్ 1982 నుండి 16 జనవరి 1983 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా కూడా సేవలు అందించారు. 202లో 86 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు. చంద్రబాబు నాయుడు, శివప్రసాద్ బాల్య స్నేహితులు. ఆయన ద్వారా రాజకీయాలలోకి వచ్చి 1999లో సత్యవేడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 1999-2001 మధ్య సమాచార, సాంస్కృతిక శాఖ మంత్రిగా పనిచేశారు. చిత్తూరు పార్లమెంటు సీటు ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో 2009, 2014లో చిత్తూరు నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి రెడ్డప్ప చేతిలో ఓటమిచెందారు. 2019 సెప్టెంబరు 21న కన్నుమూశారు. రాజకీయాలతో పాటు సినిమా పై ఆయనకు ఉన్న ఆసక్తి తో పలు సినిమాల్లో నటించారు. వీరి కుటుంబం నుంచి మరెవ్వరు రాజకీయాల్లోకి రాలేదు. గుమ్మడి కుతూహలమ్మ 1979లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. చిత్తూరు జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యకర్తగా, 1980 - 1985 సమయంలో చిత్తూరు జిల్లా జెడ్పి చైర్ పర్సన్ గా, కో- ఆప్షన్ సభ్యురాలిగా పనిచేశారు. 1985లో వేపంజేరి నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా శాసనసభకు ఎన్నికయ్యారు. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత రాజకీయాలకు దూరంగా ఉన్న ఆమె 2023లో కన్నుమూశారు.

# కేసీఆర్ జోస్యంపై ...మంటలు

విజయవాడ, ఏప్రిల్ 30 తెలంగాణలో అధికారంలో కోల్పోయిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై జోస్యం చెప్పడం మొదలుపెట్టారు. ఏపీలో పోరు ఉత్కంఠభరితంగా సాగుతున్నప్పటికీ ఎడ్జ్ ఎన్డీఏ కూటమికే ఉందని ప్రముఖ సర్వే సంస్థలు వెల్లడించాయి. ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడటంతో ప్రీపోల్ సర్వేలకు ఫుల్‌స్టాప్ పడితే బీఆర్ఎస్ అధ్యక్షుడు మాత్రం తనదైన స్టైల్లో మరోసారి జగన్‌కు మద్దతు ప్రకటించారు. అధికారంలోకి వచ్చేది మళ్లీ జగనేనని తేల్చేశారు. దాంతో ఇప్పుడు అటు నెటిజన్లకి ఇటు టీడీపీ నేతలకు టార్గెట్ అవుతున్నారు ఆ మాజీ సీఎం. తెలంగాణలో హ్యాట్రిక్ విజయం ఖాయమని ఇక జాతీయ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పాలని టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చేసిన కేసీఆర్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద షాకే తగిలింది. సీన్ మొత్త రివర్స్ అయింది. దాంతో జాతీయ రాజకీయాల సంగతి పక్కనపెట్టి రాష్ట్రంలో పార్టీని కాపాడుకునే పనిలో పడ్డారాయన అలాంటాయన తాజాగా ఏపీ ఎలక్షన్ రిజల్ట్స్‌పై జోస్యం చెప్పారు. ఏపీలో అధికారంలోకి వచ్చేది మళ్లీ జగనేనని తేల్చేశారు. వాస్తవానికి కేసీఆర్ ఇపుడే కాదు ఎపుడూ జగన్ పేరే చెప్పారు. రాష్ట్ర విభజన తరువాత జరుగుతున్న మూడవ ఎన్నిక ఇది. 2014 ఎన్నికల్లో కూడా కేసీఆర్ అదే చెప్పారు. తెలంగాణలో తాను, ఏపీలో జగన్ సీఎంలు అవ్వబోతున్నామని పోలింగ్ ముగియగానే ప్రకటించారు. అది జరగలేదు ఇక 2018లో కేసీఆర్ తెలంగాణాలో రెండోసారి అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ కి ఆయన అన్ని రకాలుగా సాయపడ్డారన్న ప్రచారం జరిగింది. దానికి తగ్గట్లే కేసీఆర్, జగన్‌ల రహస్య మైత్రిపై టీడీపీ నేతలు ఆరోపణలు గుప్పిస్తుంటారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏపీకి రావాల్సిన ఆస్తుల విషయంలో జగన్ ఉదాసీనంగా వ్యవహరించారని టీడీపీ ఆరోపిస్తుంది. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ జగన్ కు ఆర్థికంగా సాయపడ్డారని టీడీపీ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. జగన్ కేసీఆర్ కు మంచి మిత్రుడని, ఆయన అలా మాట్లాడకుండా తాము ఎలా గెలుస్తామని చెబుతాడంటూ టీడీపీ నేతలు ఇప్పుడు మండిపడుతున్నారు. చంద్రబాబు అంటే ఫస్ట్ నుంచి కేసీఆర్ కు పడదని, చంద్రబాబును అనేకసార్లు మీడియా సమావేశాల్లో కేసీఆర్ విమర్శలు చేసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. పైగా జగన్ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఇపుడు కూడా గెలిచేది జగన్ అనే కేసీఆర్ చెబుతున్నారు. జగన్ గెలవాలని కేసీఆర్ కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. మరి ఆయన జోస్యం ఎంత వరకు కరెక్ట్ అవుతుందో కాని సోషల్ మీడియాలో మాత్రం ఆయన ట్రోల్ అవుతున్నారు. టీడీపీ నేతలైతే కేసీఆర్‌పై ఒక రేంజ్లో ఫైర్ అవుతున్నారు. అయితే ఎన్నికల సమయంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలతో టీడీపీ అప్రమత్తమయిందంటున్నారు. పార్టీ క్యాడర్ మరింత అలెర్ట్ అవ్వడానికి కేసీఆర్ వ్యాఖ్యలు దోహదపడ్డాయంటున్నారు. జగన్‌తో ఉన్న సన్నిహిత సంబంధాలతో కూటమి గెలవకూడదని ఆయన కోరుకుంటున్నారని? తన మనసులోని మాట చెప్పారే తప్ప ఆయన ఏమైనా సర్వేలు చేయించారా అని అని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు అంటే కేసీఆర్‌కు సరిపడదని చంద్రబాబును స్కిల్ డెవలెప్‌మెంట్ స్కామ్ కేసులో అరెస్ట్ చేసినప్పుడు కూడా హైదరాబాద్ లో ఆందోళనలు చేయకుండా అడ్డుకున్న విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. మొత్తానికి కేసీఆర్ జోస్యం హాట్ టాపిక్‌గా మారిందిప్పుడు.

# ఏపీలో గాజు గ్లాసు రచ్చ...

విజయవాడ, ఏప్రిల్ 30, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ లో జనసేన గుర్తు వ్యవహారం హాట్ టాపిక్‌గా మారుతోంది. నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగియడంతో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలబడిన వారికి రిటర్నింగ్ అధికారులు గుర్తులు కేటాయింటారు. ఫ్రీ సింబల్స్ లో ఉన్న వాటిని అభ్యర్థులకు ఎంచుకునే అవకాశం కల్పించారు. ఒక గుర్తు కోసం ఎక్కువ మంది పోటీ పడితే డ్రా తీసి గుర్తు కేటాయించారు. అయితే ఇలా కేటాయించిన సింబల్స్ లో కొన్ని నియోజకవర్గాల్లో గాజు గ్లాస్ గుర్తు ఉంది. విజయనగరంలో టీడీపీ రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ ఎమ్మెల్యే మీసాల గీతకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు. ఎన్నికల సంఘం ఆ గుర్తును జనసేన పార్టీకి రిజర్వ్ చేసిందని ఇండిపెండెంట్లకు ఇవ్వకూడదని టీడీపీ నేతలు అభ్యంతరం చెప్పారు. అయితే అలాంటి ఆదేశాలు తమకు రాలేదని.. చెప్పి రిటర్నింగ్ అధికారి గాజు గ్లాస్ గుర్తు కేటాయించార. అలాగే జగ్గంపేటలో జనసేన పార్టీకి చెందిన సూర్యచంద్ర ఇండిపెండెంట్ గా నామినేషన్ వేశారు. అక్కడ కూడా ఆయనకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు. తాను జనసేన అభ్యర్థినేనని ఆయన ప్రచారం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. అక్కడ కూడా వివాదాస్పదమయింది. టీడీపీ నేతలు అభ్యంతరం చెప్పినా రిటర్నింగ్ అధికారులు గుర్తుల కేటగిరిలో గ్లాస్ ఉందని చెప్పి కేటాయించారు. జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్. అయితే జనసేనకు గుర్తింపు లేకపోవడంతో ఆ గుర్తు ఫ్రీ సింబల్ కేటగిరిలో ఉంది. తర్వాత జనసేన పార్టీ విజ్ఞప్తి మేరకు ఆ గుర్తును జనసేన పార్టీకి కేటాయించారు. అయితే జనసేన పార్టీ పోటీ చేయని స్థానాల్లో స్వతంత్రులకు కేటాయిస్తారు. తిరుపతి లోక్ సభ ఉపఎన్నికల్లో బీజేపీకి మద్దతిచ్చిన జనసేన ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ అక్కడ ఓ స్వతంత్ర అభ్యర్థి గాజు గ్లాస్ గుర్తును దక్కించుకుని పోటీ చేశారు. అయితే ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించిన ఎన్డీఏ కూటమి నేతలు గాజు గ్లాస్ గుర్తును జనసేనకు రిజర్వ్ చేయాలని ఏపీలో జనసేనకు మాత్రమే కేటాయించాలని ఆ పార్టీ పోటీ చేయకపోతే ఎవరికీ కేటాయించవద్దని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఈ మేరకు ఈసీ గాజు గ్లాస్ గుర్తును రిజర్వ్ కేటగిరిలో పెట్టినట్లుగా ప్రచారం జరిగింది. అయితే కొన్ని చోట్ల ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాస్ కేటాయించడం వివాదాస్పదమవుతోంది. నిజానికి గాజు గ్లాస్ సింబల్ ను రిజర్వ్ చేయకపోతే అన్ని చోట్లా స్వతంత్రులకు కేటాయించాల్సి ఉంది. కానీ అన్ని చోట్లా ఇలా కేటాయించినట్లుగా సమాచారం రాలేదు. నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగిసింది. గుర్తుల కేటాయింపు తర్వాత ఏ నియోజకవర్గం నుంచి ఎంత మంది బరిలో ఉన్నారు. ఎవరికి ఏ గుర్తు అన్నది ప్రకటించే అవకాశం ఉంది. గాజు గ్లాస్ గుర్తుపై ఈసీ స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఒక వేళ రిజర్వ్ చేయకపోతే జనసేన పోటీ చేయని అన్ని చోట్లా స్వతంత్రులకు కేటాయిస్తారు. రిజర్వ్ చేస్తే ఇప్పటికే కేటాయించిన వారికి మార్పులు చేస్తారని అంచనా వేస్తున్నారు.




# సర్వేపల్లిలో టీడీపీకి బూస్టింగ్

నెల్లూరు, ఏప్రిల్ 30 ఏపీలో ఎన్నికల శంఖారావం మోగనున్న క్రమంలో నెల్లూరు జిల్లాలో ఇన్నాళ్లు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అన్నట్టు మారింది రాజకీయం. కడప తర్వాత వైసీపీకి కంచుకోటగా ఉంది నెల్లూరు జిల్లా. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో జఅఖ 10 స్థానాలను కైవసం చేసుకుంది. అయితే ఓడలు బళ్లు అవుతాయి. బళ్లు ఓడలు అవుతాయి అనే మాట ఇప్పుడు అధికార వైసీపీకి కరెక్ట్ గా సెట్ అయ్యేలా కనిపిస్తుంది. నాడు సీట్లు అన్నింటినీ క్లీన్ స్వీప్ చేసిన ఫ్యాన్ పార్టీ ఈసారి మాత్రం పవర్ లేక మూలనపడిందా అనే డౌట్ వస్తుంది. వైసీపీ సర్కారుపై ఉన్న వ్యతిరేకతతో నెల్లూరు జిల్లాలో టీడీపీకి ఫుల్ బూస్టింగ్ వస్తుంది. ఈ క్రమంలోనే వైసీపీ కంచు కోటలోనే టీడీపీ జెండా రెపరెపలాడనుందా అనే ఆసక్తి సర్వత్రా నెలకొంటుంది. ఏది జరిగినా మన మంచికే.. అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందని సహజంగా అంటుంటారు. ఈ నానుడు రాజకీయాల్లోనూ వినిపిస్తూ ఉంటుంది. గత ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత కూడా ఎక్కడా కుంగిపోకుండా పార్టీ శ్రేణులను నడిపిస్తున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. వైసీపీ కంచుకోటగా చెప్పుకునే నెల్లూరు జిల్లాలో ఈసారి మాత్రం వైసీపీపై ఉన్న వ్యతిరేకత టీడీపీకి అనుకూలంగా మారిందా అంటే. అవుననే సమాధానం వినిపిస్తుంది. ఇక దొరికిందే ఛాన్స్ అని ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. చంద్రబాబు వరుస పర్యటనలతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే పని ఉంటూ పార్టీ క్యాడర్లో నూతన జోష్ నింపుతున్నారు. నెల్లూరు జిల్లాలో తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగినప్పటికీ వైసీపీ ఏర్పడ్డప్పటి నుంచి ఆ పార్టీ ఇక్కడ కీలకంగా మారింది. కానీ ఈసారి మాత్రం టీడీపీ బలం గట్టిగా ఉండడంతో వైసీపీ కంచుకోటని బద్దలు కొట్టేందుకు చూస్తోంది. జిల్లాలోని బడా నేతలు అందరిని ఆకర్ష్ పథకం కింద టీడీపీ గూటికి చేరేలా చేయడంలో టీడీపీ సక్సెస్ అయ్యింది. కీలక నేత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైతం ఇప్పుడు టీడీపీ నుంచి బరిలో ఉన్నారు. దాంతో ఈసారి ఏదేమైనా తాడోపేడో తెలుసుకునేందుకు సై అంటే సై అంటున్నారు టీడీపీ నేతలు. టీడీపీకి సపోర్ట్ గా బీజేపీ, జనసేన కూడా ఆయుధాలను సంధిస్తూ తోడవడంతో చంద్రబాబు వైసీపీ ప్లాన్స్ కి పై ఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజాగళం పేరిట వరుసగా పర్యటనలు చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు చంద్రబాబు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికే వైసీపీ ముఖ్య నేతలంతా సైకిల్ ఎక్కేయడంతో.. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఛాన్స్ మిస్ చేసుకొను అంటూ బాబు ప్లాన్స్ వేస్తున్నారు. అందుకు గాను నిన్న ఒక్కరోజే ఉమ్మడి జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో పర్యటించారు చంద్రబాబు. ముందుగా గూడూరులో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఆయన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. 14 ఏళ్ల పాటు అధికారంలో ఉండగా తాను ఏం చేశానో చెబుతూనే భవిష్యత్తులో ఏం చేయబోతున్నాను కూడా చంద్రబాబు మహిళలకు అర్థమయ్యేలా వివరించే ప్రయత్నం చేశారు. దీంతో నియోజకవర్గ మహిళల్లో సైతం కొత్త జోష్ నెలకొంది. అలానే ఈ మీటింగ్ కి గూడూరు, వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేట నుంచి కూడా పార్టీ ప్రముఖ నాయకులు ఇక్కడకి రావడం పార్టీకి ప్లస్ గా మారింది. అదే స్పీడ్ లో సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరులో కూడా చంద్రబాబు పర్యటన సాగింది. ముందుగా రోడ్ షోలో పాల్గొన్న చంద్రబాబు వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కూడా ఘాటైన విమర్శలు చేశారు. కేజిఎఫ్ 1, కేజీఎఫ్ 2 సినిమా థియేటర్లలో చూస్తే కేజిఎఫ్ త్రీ మాత్రం సర్వేపల్లి లో చూడవచ్చని సెటైర్లు వేశారు. మైనింగ్ మాఫియాతో వైసీపీ నేత ఫుల్ గా దోచుకుంటున్నారని బాబు దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వరుస పర్యటనలతో గూడూరు, సర్వేపల్లి నియోజకవర్గాల్లో కాస్త స్తబ్దగా ఉన్న టీడీపీ క్యాడర్లో కదలికలు వచ్చాయని అభిప్రాయపడుతున్నారు. అలానే వైసీపీలో అభ్యర్థులను ఎదుర్కోవడం కోసం టీడీపీ గెలుపు గుర్రాలపై దృష్టి పెట్టి అభ్యర్థులను ప్రకటించారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచారంతో పాటు అధికార పక్ష నాయకులను దీటుగా ఎదుర్కొంటూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. ఈ నూతన ఉత్తేజం ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు కురిపిస్తాయా అంటే కాదనలేని పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు స్తబ్దుగా ఉన్న టీడీపీ క్యాడర్. చంద్రబాబు పర్యటనలతో జోష్ తెచ్చుకుంది. ఇక వైసీపీ ప్రధాన లీడర్లు టీడీపీలోకి రావడంతో గెలుపు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి వైసీపీ వ్యతిరేకతతో పాటు ఆ పార్టీ ముఖ్య నేతలంతా టీడీపీ లోకి రావడం వరుస పర్యటనలతో చంద్రబాబు పార్టీ శ్రేణుల్లో జోష్ నింపడమే కాకుండా..అధికార పార్టీ నేతలపై వాగ్బాణాలు సంధిస్తూ దూసుకుపోవడం చూస్తుంటే నెల్లూరు జిల్లాలో టీడీపీ ఈసారి గట్టిగా విక్టరీ కొడుతుందా ? అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది

# సొంతూరుకు వెళ్లేదెలా...

విజయవాడ, ఏప్రిల్ 30, వేసవి సెలవులు వచ్చేశాయి... దీంతో పాటు ఏపీలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ కు వెళ్లేందుకు తెలంగాణ నుంచి జనం రెడీ అవుతున్నారు. అయితే ముందుగా టిక్కెట్లు బుక్ చేసుకుందామనుకుంటే ఆర్టీసీ, రైలు టిక్కెట్లన్నీ బుక్ అయిపోయాయి. రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ చాంతాడంత ఉంది. ఆర్టీసీ బస్సుల్లో సీట్లు లేవు. అదనపు బస్సులు వేస్తే తప్ప సీట్లు దొరకని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ప్రయివేటు బస్సులు తడాఖా చూపుతున్నాయి. ఏపీలో పలు నగరాలకు వెళ్లే ధరలను అమాంతంగా పెంచేశాయి. సీట్లన్నీ అయిపోవడంతో... ప్రధానంగా మే 10 వతేదీన వెళ్లేందుకు హైదరాబాద్ చుట్టుపక్క ప్రాంతాల నుంచి అనేక మంది సొంత ప్రాంతాలకు బయలుదేరుతున్నారు. ఒకవైపు ఓటు హక్కు వినియోగించుకోవడానికి, మరొక వైపు వేసవి సెలవుల్లో సొంత ఇంటివద్ద పిల్లలతో కొన్ని రోజులు గడుపుదామని కోరుకుంటున్నారు. కార్మికుల నుంచి ఉద్యోగుల వరకూ అందరూ ఏపీ బాట పట్టారు. అయితే ఆర్టీసీ బస్సులన్నీ ఫుల్ కావడంతో ప్రయివేటు బస్సులలో వెళ్లేందుకు ట్రావెల్స్ సంస్థల వద్దకు జనం క్యూ కడుతున్నారు. ప్రయివేటు బస్సుల కార్యాలయాలకు వెళితే రెండు టిక్కెట్లు అయితే కొంత తగ్గిస్తున్నారు. ఒక టిక్కెట్ అయితే మాత్రం తగ్గించేది లేదని చెబుతున్నారు..

## పదవి విరమణ పొందిన ఎస్సై,ఎఆర్ ఎస్సైలను సన్మానించిన కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్.



కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 విభారె న్యూస్..సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ అన్నారు.ఈ సంధర్బంగా మంగళవారం పదవి వీరమణ పొందిన కర్నూలు ఒకటవ పట్టణ పియస్ – ఎస్సై ఈ. ఆర్ ప్రకాష్ బాబు,ఎఆర్ హెడ్ క్వార్టర్ – ఆర్ముడు రిజర్వుడు – ఎఆర్ ఎస్సైలు సి. రఘు రాముడు,ఎ. శ్రీమన్నారయణ లను కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. పోలీసుశాఖకు వారు అందించిన సేవలను జిల్లా ఎస్పీ కొనియాడారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి విరమణ పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


## వైసీపీలో చేరిన మాజీ టిడిపి కౌన్సిలర్ హరి ప్రసాద్ రెడ్డి..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 30 విభారే న్యూస్..మంగళవారం రోజు ఎమ్మిగనూరు వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక సమక్షంలో పట్టణంలోని 24 వ వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ హరి ప్రసాద్ రెడ్డి, వీరితో పాటు తిమ్మారెడ్డి,మధుమోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,పాండురంగారెడ్డి, వడ్డే ఆంజనేయులు, మంజు, మంగలి గోవిందు, వడ్డే మారెప్ప, చాకలి రంగన్న, చాకలి రామలింగడు, టిడిపిని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీవీఎస్ మహేశ్వర్ రెడ్డి,రఘునాథరెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, పాల శ్రీనివాస్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం శ్రీమతి బుట్టా రేణుకతో ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం..

ఎమ్మిగనూరు ఏప్రిల్ 30 విభారే న్యూస్..ఈనెల 13వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికల సందర్భం ను పురస్కరించుకొని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి బుట్టా రేణుక తో 01.05.2024 (బుధవారం) సాయంకాలం 07.00 గంటలకు శ్రీ వాసవి (ఏ.సి) కళ్యాణమంటపము నందు ఆత్మీయ సమావేశం నిర్వహించబడును. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, వీరశైవ లింగాయత్ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ రుద్ర గౌడు ముఖ్య అతిథులుగాను, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తక్కశిల సుబ్రహ్మణ్యం, కర్నూలు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దేవకి జనార్ధన్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు చెరుకు రమేష్ లు అతిథులుగా విచ్చేయుచున్నారు. ఈ ఆత్మీయ సమావేశమునకు ఆర్యవైశ్య సంఘము, ఆర్యవైశ్య యువజన సంఘము, ఆవోపా సంఘము, వాసవి పూజా సమితి సంఘము, వినాయక మండలి సంఘము మొదలగు కార్యవర్గ సంఘ సభ్యులందరూ విరివిగా పాల్గొని ఈ కార్యక్రమమును జయప్రదం చేయవలెనని ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు,21 వ వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జి తారా రాజ శేఖర్ కోరారు. తదుపరి విందు కార్యక్రమము ఏర్పాటు చేయడమైనది.



# నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ అవసరం: జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30-లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో భాగంగా నోటాతో కలిపి అభ్యర్థుల సంఖ్య 17 నుంచి 32 లోపు ఉంటే రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమవుతాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు రాజకీయ పార్టీ ప్రతినిధులతో అన్నారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు విషయంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ.పద్మజ, కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిదులు శివరామ్ కృష్ణ, ప్రసాద్ రెడ్డి, బిజెపి పార్టీ తరఫున నాగ శివ సాయి సందీప్, సిపిఐ(ఎం) పార్టీ తరఫున పూల నరసింహులు, బీఎస్పీ పార్టీ తరఫున కుట్టు శ్రీనివాసులు ఎస్డిపిఐ తరఫున ఎస్ఎం హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత నంద్యాల పార్లమెంటు-31, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం-18, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గం -28, ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం-18, శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం -18, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం-28, డోన్ అసెంబ్లీ నియోజకవర్గం -16 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా బ్యాలెట్ యూనిట్ లో నోటాతో కలిపి అభ్యర్థుల సంఖ్య 17కు మించితే అదనపు బ్యాలెట్ యూనిట్ వినియోగించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంతో పాటు ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో అభ్యర్థులు లెక్కకు మించి ఉండటంతో అదనపు బ్యాలెట్ యూనిట్లను అమర్చి పోలింగ్ నిర్వహించాల్సిన పరిస్థితి వుందన్నారు.అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నంద్యాల పట్టణంలోని టేక్కె మార్కెట్ యార్డులో ఉన్న స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి నిలువ ఉన్న 245 బ్యాలెట్ యూనిట్లను డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి తరలించే ప్రక్రియలో పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరో 3,325 బ్యాలెట్ యూనిట్ల బెంగళూరు నుండి తెప్పిస్తున్నామని వాటిని బెల్ ఇంజనీర్లతో ఎఫ్ ఎల్ సి చేయించి సంబంధిత నియోజకవర్గాలకు చేరవేస్తామని కలెక్టర్ వివరించారు.

# సామాన్య ప్రజలే మా స్టార్ క్యాంపైనర్లు : నాగిని రవి సింగారెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30-సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైయస్సార్ పార్టీకి సామాన్యులే స్టార్ క్యాంపైనర్లుగా వ్యవహరిస్తూ ఎన్నికల సమరంలో వైఎస్ఆర్ పార్టీకి సైనికులుగా నిలిచి అఖండ విజయాన్ని అందించాలని నంద్యాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఒకటో వార్డులో మాజీ కౌన్సిలర్ కన్నమ్మ, ఇన్చార్జి మునయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, అలాగే నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను వివరించారు. మే నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి లకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో జగనన్న అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాలలో అర్హులైన లబ్ధిదారులకు అందించిన సంక్షేమం, అభివృద్ధి చేపట్టిన పలు కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు వైఎస్ఆర్ పార్టీకి పెద్ద ఎత్తున ప్రచారాలు , వివిధ మాధ్యమాలు, సభలు సమావేశాలు అవసరం లేదన్నారు , వైఎస్ఆర్సిపి పార్టీ చేసిన మంచి పనులను అందరికీ నలుగు దిశల తెలియజేసేందుకు సామాన్య ప్రజలే మా స్టార్ క్యాంపెనర్లుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నాయకులుబోడెన్న,ఎర్రన్న,తిమ్మరాజు, నాగస్వామి,నాగార్జున, మధుబాబు,శేఖర్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్డీయే అభ్యర్థి విజయానికి అభిరుచి మదు కృషి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా స్వామ్య ప్రభుత్వం కావాలా, అహంభావి ప్రభుత్వం కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని నంద్యాల పార్లమెంటు బిజెపి కో ఆర్డినేటర్ అభిరుచి మదు పేర్కొన్నారు.శ్రీశైలం నియోజకవర్గం లోని జీని పాలెం, ఈర్నపాడు,సింగవరం గ్రామాల్లో తెలుగుదేశం అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ఎన్.డి. ఏ.అభ్యర్థుల విజయానికి బిజెపి రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ,బనగాన పల్లె,శ్రీశైలం నియోజకవర్గాల్లో బిజెపి శ్రేణులతో కలిసి విశృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా స్వామ్య ప్రభుత్వం కావాలో, అహంభావి ప్రభుత్వం కావాలో ఆలోచించుకోవాలన్నారు.శ్రీశైలం నియోజకవర్గంలో నీ గ్రామాల్లో మైకు పట్టుకోవాలంటే ముందుగా నందమూరి తారక రామారావు అమర్ రహై అనే నినాదాలు ప్రతి ఒక్కరూ చేయాలన్నారు.ప్రజలతో ఎన్టీఆర్ అమర్ రహే అని పించారు.నియోజకవర్గం ప్రజలు ఆనందంగా ఉన్నారంటే ఆయన హయాంలో తెలుగు గంగ ప్రాజెక్టు తీసుకొని రావడంతో త్రాగు,సాగునీరుకు ఇబ్బందులు తొలగాయన్నారు.గ్రామాలు పచ్చగా వున్నాయంటే ఆయన చేసిన మేలే అన్నారు.ఎన్టీఆర్ కృతజ్ఞత టెర్చుకోవాలంటే తెలుగుదేశం జండా తప్ప మరొకటి కనిపించకూడదని అన్నారు.ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు డబ్బున్న అహంభావికి,రైతు బిడ్డకు జరుగుతున్న ఎన్నికలన్నారు.ఎన్నికల్లో బుడ్డా కు భారీ మెజారిటీతో గెలిపించి మరెవరూ నామినేషన్ వేయాలంటే ఆలోచన లేకుండా చేయాలన్నారు.బిజెపి,తెలుగుదేశం కలిస్తే విజయం తప్పదని,ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కలవడంతిరుగులేదన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇస్తే జగన్ ప్రభుత్వం సొంత డబ్బులు ఖర్చు పెట్టు స్టిక్కర్లు,రంగులు వేసుకొని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.వైసిపి ప్రభుత్వం లో చదువు,ఉద్యోగాలు,జీతాలు లేవు,రిటైర్డు ఉద్యోగుల బెన్ఫిట్స్ లేవన్నారు.ప్రతి నెల డిల్లీకి వెళ్ళి అప్పు తీసుకొస్తే కానీ పూట గడవధని ఎద్దేవా చేశారు.అంపశయ్య పై వున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదుకోవాలంటే ఒక్కసారి ఎన్.డి.ఏ కూటమికి బటన్ నొక్కాలని అన్నారు.కేంద్రం,రాష్ట్రంతో కలవడం వల్ల నిధులకు ఇబ్బందులు ఉండవని అన్నారు.దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్రంలో చంద్ర బాబు నాయుడు ను గెలిపిస్తే అభివృద్ధి ఉరకలేస్తుంది అన్నారు

# డ్రైయిన్ లో పూడిక తీత పనులు పరిశీలన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 30-నంద్యాల పట్టణంలో మంగళవారం మునిసిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి , శానిటరీ సూపర్వైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తో కలసి కమిషనర్ డ్రెయిన్ లో పూడిక తీత పనులను పరిశీలించారు , శానిటేషన్ పనులను, మరియు టెక్కే మార్కేట్ యార్డు నందు శానిటేషన్ పనులను, డానియల్ పురం గేట్ వద్ద జరుగుతున్న డ్రైన్ పనులను పరిశీలించారు. అలాగే 5-7-1 వ వార్డు సచివాలయాల యందు అకస్మిక తనిఖీ చేసి పలు రిజిస్టర్లను పరిశీలించారు . శానిటేషన్ పనులను. మస్టర్ పరిశీలించారు.



## కర్నూలు అసెంబ్లీకి సప్లిమెంటరీ రాండమైజేషన్ ద్వారా రెండవ బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

**మే 2, 3వ తేదీలలో కర్నూలు అసెంబ్లీ ఈవిఎం కమీషనింగ్**

**మే 4, 5వ తేదీలలో కర్నూలు పార్లమెంటుకు ఈవిఎం కమీషనింగ్**

కర్నూలు, ఏప్రిల్, 30 : కర్నూలు అసెంబ్లీకి సప్లిమెంటరీ రాండమైజేషన్ ద్వారా రెండవ బ్యాలెట్ యూనిట్ కేటాయింపు ప్రక్రియను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన నిర్వహించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సప్లిమెంటరీ ఈవీఎం రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 16 (నోటాతో కలిపి) కంటే ఎక్కువ మంది అభ్యర్థులు కర్నూలు అసెంబ్లీ, కర్నూలు పార్లమెంటు స్థానాలకు పోటీలో ఉన్నారని అందులో కర్నూలు అసెంబ్లీ స్థానానికి 25 మంది అభ్యర్థులు మరియు నోటా, కర్నూలు పార్లమెంటు స్థానానికి 19 మంది అభ్యర్థులు మరియు నోటా ఉండడం వల్ల రెండవ బ్యాలెట్ యూనిట్ ఏర్పాటు చెయ్యడానికి సప్లిమెంటరీ ఈవీఎం రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. గతంలో అన్ని నియోజకవర్గాలకు కేటాయించిన వాటికి రిజర్వ్ లో ఉన్న 631 బ్యాలెట్ యూనిట్ల నుంచి 309 కర్నూలు అసెంబ్లీకి సప్లిమెంటరీ రాండమైజేషన్ చేసి రెండు బ్యాలెట్ యూనిట్లు కేటాయించామన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190